10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
గురువారం 12 సెప్టెంబర్ 2024 పేజీలు 8

# జీఓలు ఇచ్చి చేతులు దులుపుకుంటే కాలేజీలు రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**జీఓలు ఇచ్చి చేతులు దులుపుకుంటే మెడికల్ కాలేజీలు రావని తెలిపారు మంత్రి దామోదర రాజనర్సింహ. గత పాలకులు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు హడావిడిగా 8 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు జీవోలు ఇచ్చారని ట్వీట్ చేశారు మంత్రి. మెడికల్ కాలేజీలకు బిల్డింగ్ లేదు, హాస్టల్ లేదు, హాస్పిటల్ లేదు, స్టాఫ్ ను నియమించలేదు, ఎక్విప్ మెంట్ కొనలేదని.. కానీ కాలేజీలు ఏర్పాటు చేశామని BRS నేతలు డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్ పై బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

-2లో

- సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సంతోష్‌రెడ్డి..
- బుధవారం ఆయన నివాసానికి వెళ్ళిన మాజీ మంత్రులు హరీష్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి..
- ఖమ్మం మున్నేరు వరద బాధితుల పరామర్శ పర్యటనలో హరీష్‌రావుపై దాడి ఘటనలో..
- హరీష్‌రావుకి రక్షణగా నిలబడిన బీఆర్ఎస్ నేత సంతోష్‌రెడ్డి కాలుకు తీవ్ర గాయం..



సంతోష్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు..

# బీఆర్ఎస్ నేతను పరామర్శించిన.. హరీష్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి..

**ఖమ్మం వరద ముంపు పర్యటనలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడు సంతోష్‌రెడ్డి..**





సంగారెడ్డి జిల్లా కొత్తపల్లి గ్రామం..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 11:** పేరుకే కాంగ్రెస్ ప్రజాపాలన.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోలేని దుస్థితి, తెలంగాణలో దాపరించిందని, ప్రజాపాలన కూని అయిందని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ రెడ్డిని మాజీ మంత్రులు హరీష్ రావు, సునిత లక్ష్మారెడ్డి ఆయన నివాసంలో బుధవారం పరామర్శించారు.. తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు, ఖమ్మం జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతానికి మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలతో ఖమ్మం వరద బాధితులకు సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు.. హరీష్ రావుపై కర్రలతో రాళ్లతో జరిపిన దాడిలో హరీష్ రావుకు రక్షణగా నిలబడి తీవ్రమైన గాయాల పాలైన సంతోష్ రెడ్డిని బుధవారం పరామర్శించారు.. వరద బాధితులను పరామర్శించడానికి వెళ్ళిన తమపై..! కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం దుర్మారంగమని, పైగా దాడి చేసిన వారిని వదిలేసి తమ తిరిగి కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. దీనిని, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, మీకు అధికారం ఉన్నదని విర్రవీగితే ప్రజలు మీకు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.. తమపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి. ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడువెంకటేశం గౌడ్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు



# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వినాయక నిమజ్జనం

- కనుల పండువగా నిమజ్జన కార్యక్రమం..
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..
- సమీకృత కలెక్టరేట్‌లో పాల్గొన్న అధికార యంత్రాంగం..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 11:**మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మట్టి వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్టించి ఐదు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన అధికారులు బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. అనంతరం అధికారులు, సిబ్బంది నిమజ్జనంలో పాల్గొని బొజ్జ గణపయ్యకు వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు..

# నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ గుడ్ న్యూస్



హైదరాబాద్ పెన్ పవర్: నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి మరో భారీ గుడ్ న్యూస్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని.. ఈ ఏడాది చివరికల్లా మరో 35 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని తీపి కబురు చెప్పారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో (సెప్టెంబర్ 11) శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఎస్సైల ఔట్ పాసింగ్ పరేడ్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

-2 లో

# ప్రభుత్వ భూములపై.. తహశీల్దార్‌లతో కలెక్టర్ సమీక్ష..

- గూగుల్ ఎర్త్ ద్వారా కెఎంఎల్ మ్యాప్ నివేదికలు పంపించాలని ఆదేశం..
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ తహశీల్దార్‌లతో సమావేశం..



-2 లో

# ప్రభుత్వ భూములపై..తహశీల్దార్‌లతో కలెక్టర్ సమీక్ష..

## గూగుల్ ఎర్త్ ద్వారా కెఎంఎల్ మ్యాప్ నివేదికలు పంపించాలని ఆదేశం..

## అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ తహశీల్దార్‌లతో సమావేశం..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 11:** ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్‌లో పొందుపరిచి రిపోర్టులను పంపాలని తహాసీల్దార్లను, సర్వేయర్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్‌లో ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కెఎంఎల్ మ్యాప్‌పై అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములను తప్పనిసరిగా గూగుల్ ఎర్త్ ద్వారా కెఎంఎల్ మ్యాప్ నివేదికలు తయారు చేసి ఆర్డీవో ఆమోదంతో పంపాలని తహశీల్దార్‌లను, సర్వేయర్‌లను ఆదేశించారు. గ్రామాల వారీగా కెఎంఎల్ మ్యాప్ రిపోర్టులను తయారు చేయాలని కలెక్టరు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు తహశీల్దార్‌లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు..



## జీఓలు ఇచ్చి చేతులు దులుపుకుంటే కాలేజీలు రావు

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ విశాలాక్షి, %ణవీజు% డా. వాణి, %ఐజజజూ% కమీషనర్ డా. అజయ్ కుమార్, రాష్ట్రం లోని ప్రవేట్ హాస్పటల్స్ ప్రతినిధుల పాల్గొన్నారు. కేసీఆర్ కృషితోనే మెడికల్ కాలేజీలకు అనుమతులు వచ్చాయన్న మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి. ఇప్పటికైనా అబద్దాలు, అసత్యాలు చెప్పడం మానుకోవాలని హరీశ్ రావుకి సూచించారు.

తనిఖీల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన డొల్లతనమంతా బయటపడిందన్నారు మంత్రి రాజనర్సింహ. సరైన సౌకర్యాలు లేకపోవడంతో కాలేజీలు ఇచ్చేది లేదని %చీవీజ% తేల్చి చెప్పిందన్నారు. విద్య,వైద్యంపై చిత్తశుద్ధితో తాము యుద్ధప్రాతిపదికన %చీవీజ% నిబంధనలకు అనుగుణంగా మెడికల్ కాలేజీలను, హాస్పిటళ్లను తయారు చేశామన్నారు రాజనర్సింహ.

ఫస్ట్ అప్పీల్ లో %చీవీజ%ని ఒప్పించి ములుగు, గద్వాల్, నారాయణ పేట్, నర్సంపేట్ కాలేజీలకు అనుమతులు తీసుకొచ్చామన్నారు మంత్రి. యాదాద్రి, మెదక్ లో ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం 220 బెడ్ల హాస్పిటళ్లను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. వనస్థలిపురం, మల్కాజ్ గిరిలో ఉన్న 50 బెడ్ల దవాఖాన్లను.. 220 బెడ్లకు అప్ గ్రేడ్ చేసి టీచింగ్ హాస్పిటళ్లుగా తీర్చిదిద్దామన్నారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి కుత్బుల్లాపూర్, మహేశ్వరంలో అసలు దవాఖానాలే లేవని చెప్పారు. సెకండ్ అప్పీల్ లో కేంద్ర ఆరోగ్యశాఖను ఒప్పించి.. యాదాద్రి, మెదక్, కుత్బుల్లాపూర్, మహేశ్వరం కాలేజీలకు అనుమతులు తీసుకొచ్చామని తెలిపారు రాజనర్సింహ.

## ఉప్పల్ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వ నమోదే లక్ష్యం



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 11**

ఉప్పల్ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వ నమోదే లక్ష్యంగా పని చేస్తున్నామని మేడ్చల్ జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షుడు పోతగని గోపాల్ గౌడ్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం కుషాయిగూడ మనీషా గార్డెన్స్ లో నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొంటారని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో ఈ సభ్యత్వ తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం సతీష్ కుమార్, జిల్లా సెక్రెటరీ అంబటి వెంకటాచలం, జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ గుడ్ న్యూస్

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సైల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని.. కానీ తమ ప్రభుత్వం వచ్చాక వరుసగా నోటిఫికేషన్లు ఇస్తోందని చెప్పారు.

బీఆర్ఎస్ హయాంలో టీజీ పీఎస్సీలో అన్నీ లీకేజీలు ఉండేవని.. మేం అధికారంలోకి రాగానే టీజీ పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలపై ఇప్పుడు ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవని అన్నారు. నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని గుర్తు చేశారు. మా ప్రభుత్వ పని తీరుపై యువకులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని భరోసా ఇచ్చారు. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నేరవేరలేదని.. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

